పాలగిరి వేణు

# పాడుదుగులు



'బజర్' మోగింది...

తలుపు తీసి చూసింది సుమన...

ఎదురుగ్గా సుజాత నిలబడివుంది...

"ఆంటీ! అంకుల్ ఫోన్ చేశారు... మీతో ఏదో అర్జంటుగా మాట్లాడలట... వెంటనే రమ్మంటున్నారు..."

"అలాగేనమ్మా! సుజాతా?? పదవస్తున్నా" అంటూ తలుపుకు గడియపెట్టి సుజాత వాళ్ళింటికి బరల్దేరింది సుమన... సుజాత యింటిగల వాళ్ళమ్మాయి... ఆ ఫోను కూడ వాళ్ళదే! శ్రీవారు ఎప్పుడూ ఫోన్ చేయరు... ఎంత అవసరమున్నా సరే! అన్ని విషయాల్లోను అంతే!

ఫోను అందుకుని "హలో" అంది సుమన.... "హలో? సుమనా? ఈ రాత్రి ఫస్టు షోకు టికెట్లు రిజర్వు చేయించా?
సాయంకాలం ఐదుకే వచ్చేస్తా? పిల్లలు, నీవు 'రెడీ'గా వుండాలి... మరి... వుంటా?" అంటూ ఫోను పెట్టేశాడు... రామ్మూర్తి...

సుమన ఫోను పట్టుకుని వింటూందేగాని, ఏ సినిమాయో? విశేషమేమిటో! అడగలేకపోయింది... "అలాగే!" అనికూడ అనలేకపోయింది... శ్రీవారితో ఫోన్లో మాట్లాడ్డం అదో వింతలా తనకే అనిపించింది సుమనకు...

సుజాతకు 'థాంక్స్' చెప్పి, తన యిల్లు చేరుకుంది సుమన...

రామ్మూర్తి జీవితం 'బడ్జెట్' ప్రకారం నడుస్తుంది. ప్రతి పైసాకూడ లెక్కపెట్టి ఖర్చుపెడతాడు... ఆడంబరాలకు పోడు... ముందుచూపుగల మనిషి. పిల్లల

పదకొండేళ్ళ క్రితం రామ్మూర్తి బ్రహ్మచారి... నాటకాల పిచ్చి... ఆ పిచ్చితోనే సినిమా పిచ్చి... నాటకాలలో వేషం, సినిమా వేషాల కోసమై ప్రయత్నించింది... సినిమాల్లో నటించి ముందు డబ్బు...

పోరుపడలేక రెండు, మూడు నెలలకు ఒకసారి సినిమాకు తీసుకెళ్ళే శ్రీవారు, ఈరోజు తనంతకు తనే ఫోను చేసి సినిమాకు తీసుకెళ్తానంటే, అదోలా ఆశ్చర్యపోయింది సుమన... విషయమేమిటో అర్థం కాలేదు... 'టైము' చూసింది... నాలుగ్గంటలు... ఓ గంటలో దిగుతారు శ్రీవారు... ఉదయం అంతా ఎండలో ఆడి అలసి భోజనాలు చేసి పడుకున్న యిద్దరి పిల్లల్ని లేపి, స్నానాలు చేయించి, మంచి బట్టలు వేసింది. తనుకూడ తయారయింది. శ్రీవారి కోసం కాఫీ తయారుచేసి ఫ్లాస్కులో వుంచింది.

సినిమా అంటే పిల్లలు ఎంతో హుషారుగా వున్నారు... హుషారులో అల్లరెక్కువైతే, సుమన యిద్దరి పిల్లల వీపులమీద రెండు వడ్డన్లతో సరిపుచ్చింది. ఇంటి ముందు 'ఆటో' ఆగింది... బంధువులో, స్నేహితులెవరో వచ్చినట్లుంది. వచ్చాం పో! హుషారు టుష్ కాకి...

"అమ్మా! నాన్నారు ఆటోలో వచ్చారు..." అంటూ పెద్దబ్బాయి లోనికి పరుగెత్తి వార్త చెప్పేసి మళ్ళీ ఆటో వైపు పరుగెత్తాడు...

బయటకు తొంగిచూసింది... చిన్నమ్మాయి ఎప్పుడో ఆటోలోకూచుని ఆటోఅబ్బాయితో ఏదో మాట్లాడేస్తోంది...

" అంతా తయారయ్యారుగా...పదండి...టైమవుతోంది...రెండు నిముషాల్లో బట్టలు మార్చుకొంటాను..." అంటూ రామ్మూర్తి 'బాత్‌రూం' వైపు పరుగులాంటి నడకతో నడిచాడు...

ఎంతో ఆశ్చర్యపడుతోంది సుమన...శ్రీవారు ఆటోలో రావడమేమిటి! దూరమైనా, దగ్గరైనా, ఏ సిటీ బస్సులో వెళ్ళి రావాల్సిందే తప్ప, ఆటోఎక్కడం తనకు గుర్తులేదాయె!... ఆ హుషారు ఏమిటో శ్రీవారు తప్పక చెప్తారు...ఇప్పుడు కాక పోయినా...

'బాత్‌రూమ్' లోంచి కూనిరాగాలు ఆగిపోయాయి...రెండే నిముషాల్లో రామ్మూర్తి బట్టలు మార్చుకొని రెడీ అయ్యాడు...

పద పద మంటూ తొందర చేశాడు...తలుపు తాళమేసి, రామ్మూర్తి ప్రక్కన వదిగి కూచుంది సుమన...ఆటో 'స్టార్ట్' అయ్యాక గాని శ్రీవారు కోసం ఫ్లాస్క్‌లో వుంచిన కాఫీ గుర్తుకు రాలేదు...ప్చ్ అని అనుకుంది సుమన...

శ్రీవారివైపు ఓరగంటితో చూసింది సుమన...రామ్మూర్తిలో సంతోషం, ఉత్సాహం కల్సి అదో లోకంలో తేలిపోతున్నట్లు...లాటరీలో లక్షలేమైనా వచ్చాయా! ఎన్నిరోజుల్నుంచో కాచుకున్న ప్రమోషన్ ఏమైనా వచ్చిందా! ఏంటో అర్థం కావటంలేదు... 'సస్పెన్స్' భరించలేకుండావుంది సుమనకు...

" ఏ సినిమాకు నాన్నా వెళ్తాంట..." అంటూ చిన్నమ్మాయి...

"ఫైటింగ్ వుంటుందిగా నాన్నారూ..." అంటూ పెద్దబ్బాయి...శ్రీవారిని అడుగుతూంటే, వాళ్ళ వైపు ప్రసన్న వదనంతో, "సినిమా అంతా ఫైటింగే " అంటూ జవాబు చెప్తూనే సినిమా పేరు చెప్పలేదు శ్రీవారు...


"ఏసినిమా అయితేనేం! చూడని సినిమా ఏదయితేనేం!...తనకు..."

"నాగేశ్వరరావున్నాడా! రామారావున్నాడా! కృష్ణనా శోభనా? " అంటూ చిన్నమ్మాయి మళ్ళీ...

"అందరూ వున్నార్రా ..." అంటూ శ్రీవారు..పిల్లలకి చెప్తున్నాడు...

"అదేం సినిమాయో? సరి...చూస్తేగాని తెలియదు అని అనుకుంది సుమన...ఆటో మాంచి స్పీడులో వెళ్తోంది.....

మరో ఐదు నిముషాల్లో 'థియేటర్' ముందు ఆగింది...



ఇసుక వేసినా రాలేంత జనం... చెదురు మదురుగా కన్పించారు. ఏలాంటి హడావిడి లేదు... ఈలాంటి సినిమాకు శ్రీవారు ఎందుకో టిక్కెట్లు రిజర్వు చేయించారు....!

సినిమా పేరు చూసి హడలిపోయింది సుమన... శ్రీవారికి పిచ్చి పట్టలేదు కదా...! ఇంతకూ సినిమా "ఏడుస్తూ ఏడడుగులు..." పేరు మరీ దరిద్రంగా వుంది... సుమన తన కాపురాన్ని, ఈ సినిమాకు అన్వయించుకోలేకపోయింది.

"పెద్ద రష్‌గా లేదు... రిజర్వు చేయించారు! సినిమా బావుందనా!" అంటూ మొదట సారిగా సుమన ప్రశ్నించింది...

"రష్ లేదంటే క్లాస్ పిక్చరని అర్థం... క్లాస్‌కు మాస్ వుండరు..." ఏది క్లాసో! ఏది మాసో! తము క్లాసో, మాసో... తెలియక తికమక పడింది సుమన.....

ఏదో సినిమా అంటూ చూస్తూన్నాంగా! కాని ఆ "ఏడుస్తూ ఏడడగులు" పేరు మాత్రమే చాల భయంకరంగాను, ఘోరంగాను వుంది... అయినా భరించాలి ఓ మూడు గంటలసేపు... అంటూ మధన పడసాగింది సుమన.

'బెల్ మోగింది...రామ్మూర్తి, వెంట సుమన, పిల్లలు థియేటర్‌లోకి నడిచారు...ఎ.సి.అయినా, ఫ్యాన్లతో సరిపెట్టేస్తున్నారు... లోనంతా వేడిగావుంది... సీట్లు ఎక్కడున్నాయని అడిగితే, 'యిష్టమున్న చోట కూచోమన్నాడు గేటు కీపరు... సరిగ్గా ఫ్యాను కిందకూచున్నారు. మరో ఐదు నిముషాలు గడిచాయి. .. బాల్కనీలో మొత్తం ఓ ఇరవై మంది దాకా

కూచునివున్నారు.... రామ్మూర్తి పిల్లలతో ఏవో జోకులు వేస్తూనవ్విస్తున్నాడు... పిల్లల ప్రశ్నలకు ఏలాంటి విసుగు చూపించకుండా జవాబులతో పాటు కబుర్లు కూడ చెప్తున్నాడు... అన్నీ వింటుందే గాని సుమనకు నవ్వాలో ఏడ్వాలో తెలియడంలేదు... రామ్మూర్తి ప్రవర్తనల్లో మార్పు చూసి భయపడుతోంది సుమన...

"నాన్నారు! నాకు...నాకు..."అంది చిన్నమ్మాయి

"ఏంటమ్మా?" అంటూ ప్రశాంతంగా రామ్మూర్తి...

చిన్నమ్మాయి రామ్మూర్తి చెవిలో చెప్పింది... "లెగు మరీ? సినిమా మొదలెట్టేస్తారు"... అంటూ రామ్మూర్తి సీట్లోంచి లేచి, చిన్నమ్మాయిని బయటకు తీసుకెళ్ళాడు...!"ఔట్ పాస్" యిచ్చేవాళ్ళు కూడ లేరు గేట్లో... రామ్మూర్తిసహనానికి జోహార్లు...

రామ్మూర్తి అటువెళ్ళాడో లేదో స్ట్రెయిట్‌గా పిక్చరే మొదలెట్టారు... బ్లాక్ అండ్ వైట్ మరి....ఏ పదేళ్ళక్రితం తీసిన పిక్చర్‌లా వుంది... నటీనటుల్లో ఓ యిద్దరూ మాత్రమే గుర్తున్నారు...

రామ్మూర్తి, చిన్నమ్మాయిని తీసుకొని హడావుడాగా వచ్చి సీట్లో కూలబడ్డాడు...

"సినిమా మొదలెట్టింది యిప్పుడేనా..."!

"అవును...టైటిల్స్ అయిపోయాయి..."

"అరెరే?"

సినిమానడుస్తోంది... కథ బావున్నట్లుంది కాని ఫక్తునాటకంలావుంది.

పిక్చర్ 'బోర్' కొట్టిస్తోంది...చిన్నమ్మాయి ఏవేవో అడుగుతోంది...!శ్రీవారు అవేవో చెప్తున్నారు...పెద్దబ్బాయి పిక్చర్‌లో లీనమయిపోయాడు. సుమనకు తలనొప్పి...అయినా భరించక తప్పదు:..

"ఇంటర్వెల్" వదిలారు...థియేటర్ క్యాంటిన్ వైపు సుమను, పిల్లల్ని తీసుకెళ్ళాడు రామ్మూర్తి...తనకు కాఫీ, సుమనకు, పిల్లలకు 'కూల్‌డ్రింక్సు' తీసిచ్చాడు...

"సుమా! పిక్చరవుతూనే హోటల్లో భోజనం చేసి వెళ్దాం... ఏమంటావ్!"

"అలాగే!" అంది సుమన... ఊసురోమంటూ యిల్లు చేరుకున్నాక వంటపని తప్పినందుకు ఎంతో హాయి... 'కూల్‌డ్రింక్స్' తాగుతూ పిల్లలు కేరింతలు కొడుతున్నారు... రామ్మూర్తి అదో వుద్వేగంతో సుమన వైపు ప్రేమగా చూశాడు... సుమన మరింత భయపడింది శ్రీవారి చేష్టలకు...ఏదైనా గాలి సోకలేదుకదా?- లేకపోతే కూల్‌డ్రింక్స్, హోటల్లో భోజనం... సన్నని వణుకుతూ, రామ్మూర్తి వైపు అలా చూస్తూ నిలబడింది సుమన...

ఈ 'పిక్చర్'లో యింటెర్వెల్ వరకు ఏ 'సీను' చూసి శ్రీవారు సంతోషపడ్డారో మరి...

అందరూ 'థియేటర్' లోనికి జారుకున్నారు....

రామ్మూర్తి ఎంతో ఉత్సాహంతో సినిమాలో నిమగ్నుడయ్యాడు...చిన్నమ్మాయి నిద్రతో గావాల్ను తలవంచేసింది... పెద్దోడుకూడ అదే స్థితిలో వున్నట్లుంది... ఉన్నట్లుండి పిల్లలిద్దర్ని రామ్మూర్తి నిద్రలేపి, సినిమా చూడండని హుషారు చేశాడు... పిల్లలిద్దరు మేలుకొన్నారు.... రామ్మూర్తి మెల్లగా తన కుడిఅరచేత్తో సుమన ఎడమ అరచేయిని మృదువుగా నొక్కాడు....పదినిముషాలు గడిచింది... ఒక్కసారిగా సుమన అరచేతిని వదిలేశాడు... మనిషిలో వున్నట్లుండి అదోరకమైన ఆవేశం... నిరుత్సాహం... పిల్లలు ఫదో ప్రశ్నిస్తే, కసురుకున్నాడు... సుమన మరింత కంగారుపడింది... రామ్మూర్తి కణతల్ని నొక్కుకుంటూ కళ్ళుమూసుకొన్నాడు...

"తలనొప్పిగా వుందా!" అంది సుమన...

"ఏం? వెంట అమృతాంజనం తెచ్చావా!" అన్నాడు రామ్మూర్తి కరుగ్గా... సుమన మాట్లాడలేదు... పిల్లలు నోరుమూసుకుని సినిమా చూస్తున్నారు...శ్రీవారి మానసిక పరిస్థితిని అంచనా వేయలేకపోయింది సుమన... ఇంకో గంట అయ్యాక గాని సినిమా అయిపోలేదు...

థియేటర్ లోంచి బైట పడ్డారు...

"చెత్త బోరుసినిమా నాన్నారూ!" అంటూ పెద్దబ్బాయి...

"నాగేశ్వరరావు లేదు, రామారావు లేదు... నాన్నారు మనల్ని ఫూల్స్ చేశాడు" అంటూ చిన్నమ్మాయి 'కామెంట్స్' చేసేసరికి రామ్మూర్తి కోపంతో వూగిపోయి "నోర్మూసుకోండి" అంటూ కేకలేశాడు... పిల్లలు భయంతో సుమన వైపు వచ్చి చేరారు...

ఆటో స్టాండు దాటి ఫర్లాంగు దూరంలోనున్న



## న్యూస్ పేపర్

"ఇవాళ్టి న్యూస్ పేపర్ ఎక్కడ ఉందీ!" తన పనిమనిషిని అడిగాడు వెంకట్రావ్.

"నిన్న మధ్యాహ్నం మీరు అడిగిన దగ్గర్నుండీ వెతుకుతూనే ఉన్నాను? ఇంకా కనపడలేదయ్యా?" బదులిచ్చింది పనిమనిషి.

—జూపిటర్
(హైదరాబాద్)

బస్టాండు వైపు రామ్మూర్తి వెనక నడుస్తున్న సుమనలో సహనం నశించింది...

"భోజనం హోటల్లో అన్నారు యిందాక..."అంది మెల్లగా సుమన...

"అదొక్కటే తక్కువయింది మనకు... పదండి... పదండి... లేటైతే బస్సులు కూడ దొరకవు..." అంటూ విసురుగా నడుస్తున్నాడు రామ్మూర్తి... సుమనకు ఏడుపు ఒక్కటే తక్కువయింది... పిల్లలు నీరసంగా అడుగు లేస్తున్నారు... బస్టాండు చేరుకొన్నారు.... అరగంటదాటినా బస్సులు రాలేదు..."ఆటోలో వెళ్దాం నాన్నారూ?" అని అనబోయిన పెద్దబ్బాయి, రామ్మూర్తి ముఖం చూసి నోరుమూసుకున్నాడు....

ఆటో వాళ్ళు ఈగల్లా ముసురుతున్నారు... వాళ్ల మీద వువ్వెత్తున లేచాడు రామ్మూర్తి... ఇంకో అరగంట దాటినా బస్సులు రాలేదు...వేరే 'రూటు' లో వెళ్తున్న బస్సుల్లో జనం క్రిక్కిరిసి వున్నారు... పిల్లలు 'ఫుట్‌పాత్' మీదనే కూలబడ్డారు...సుమన శ్రీవారి వైపు ఓసారి చూసి అసహ్యంగా ముఖం తిప్పుకొని బస్సుకోసం ఎదురుచూస్తోంది... ఇంటికి వెళ్తునే 'స్టౌవ్' మీద దండయాత్ర చేయాలి మరి! రామ్మూర్తి బస్సుకోసం రోడ్డు చివరపై చూపు నిలిపినా, మనసంతా కుతకుతలాడుతోంది...

పదకొండేళ్ల క్రితం రామ్మూర్తి బ్రహ్మచారి...నాటకాల పిచ్చి...ఆ పిచ్చితోనే సినిమా పిచ్చి...నాటకాల్లో వేషం, సినిమా వేషాల కోసమై ప్రయత్నించింది... సినిమాల్లో నటించి ముందు డబ్బు...తర్వాత ఖ్యాతి సంపాదించాలని రామ్మూర్తి పట్టుదల...అప్లాంటప్పుడు 'సినీ ఫీల్డు' లో అసిస్టెంట్ డైరక్టరుగా వుండే ఓ దూరపు బంధువు తగిలాడు...తగిలడమేకాకుండా చిన్న ఎల విసిరాడు...ఆ వ



ల్లో పడ్డ రామ్మూర్తి ఓ రెండు వేలు ఎదురు డబ్బు సమర్పించి "ఏడుస్తూ ఏడడగులు" సినిమాలో ఓ పది నిముషాలు తెరమీద కనపడేలా వేషం వేశాడు...'ఇంటెర్వెల్' జరిగిన పది నిముషాలకు ఈ పాత్ర తెరమీద కొస్తుంది...సినిమా మొదలెట్టినా, ఆర్థిక యిబ్బందులవల్ల కొద్ది సంవత్సరాలు కుంటుబడింది...ఈ సినిమా అనుభవం రామ్మూర్తి ఆశకు పుర్రితాడు తగిలించింది... సంసారిక జీవితంలో పడ్డ రామ్మూర్తి ఈ చేదు అనుభవాన్ని మర్చిపోయాడు... 'ఏడుస్తూ ఏడడుగులు' మాత్రం చిరంజీవి... మళ్లీ పుంజుకొని, నిన్నటివారం రిలీజ్ అయింది... తను నటించిన ఆ పాత సినిమా అని అనుకున్నాడే తప్ప మార్పులు, చేర్పులు సంగతి తెలియదు... తన నటనా కౌసల్యాన్ని తన కుటుంబ సభ్యులకు చూపించి మెప్పు పొరదాలని ఆశతో, తన వేషం గురించి ఎవ్వరికి చెప్పకుండా 'సస్పెన్స్'లో వుంచాడు....అందుకనే టికెట్సు రిజర్వు చేయించాడు...కాని సినిమాలో తన వేషం లేదు...కథలో మార్పువల్ల తను ధరించిన పాత్ర లేదు...ఏమయితేనేం తన వేషం గురించి ముందుగా చెప్పి 'ఫూల్' కాలేదు...లేపోతే పిల్లలముందు, సుమన ముందు నవ్వుల పాలయ్యేవాడు...కాని అప్పటి ఆ రెండు వేలతో పాటు వవడ్డీలా యిప్పుడు ఖర్చు పెట్టిన సినిమా టికెట్లు, ఆటో ఛార్జీలు, కూల్‌డ్రింక్స్ ఖర్చు మాత్రమే ఎక్కువ బాధపెడ్తోంది రామ్మూర్తిని....రామ్మూర్తి 'డబ్బు' మనిషి మరి....సినిమాలో వేషం లేదని తెలుసుకొన్నాక రామ్మూర్తిలో అదో ఆవేశం ప్రవేశించింది... ఆవేశం తగ్గటానికా అన్నట్లు చలిగాలి మొదలయింది....

రామ్మూర్తి పిల్లల వైపు చూశాడు...మోకాళ్లలో తలదూర్చిజోగుతున్నారు...సుమన..కొంగు పూర్తిగా కప్పుకొని రోడ్డు మీదకు చూస్తూ వున్నది..కాని ఆమె ముఖంలో మాత్రం కోపం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది....

రామ్మూర్తి తన ప్రవర్తన తనకే సిగ్గేసింది...తనపై అసహ్యమేర్పడింది... పిల్లల వైపు, సుమన వైపు అదో జాలిగా చూశాడు....

"ఆటో"అంటూ కేకేశాడు రామ్మూర్తి....

*

# పోటీకి గడువు పొడిగింపు

## ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక

## కార్టూనిస్టులకు శుభవార్త!

# కార్టూన్‌ల పోటీ (విడి కార్టూన్‌లు)

కార్టూనిస్టుల కోరికపై ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక కార్టూన్‌ల పోటీని సంక్రాంతికి ఏర్పాటు చేస్తున్నాము. పోటీ గడువును డిసెంబరు 15వరకూ పొడగించాము. కార్టూ నిస్టులు ఉత్సాహంగా పాల్గొని పోటీని జయప్రదం చెయ్యగోర్తాము.

మొదటి బహుమతి రు. 200.

రెండో బహుమతి రు. 150.

మూడో బహుమతి రు. 100.

మరో మూడు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. 50.

పోటీకి నియమ నిబంధనలు.

* పోటీకి పంపే కార్టూన్‌లు ఏ విషయం మీదనైనా వుండవచ్చు (దీపావళే కానక్కర్లేదు).
* కార్టూన్‌ల సైజు 10X15 సెం.మీ. వుండాలి.
* కార్టూన్‌లు ఇండియన్ ఇంక్‌తోనే వెయ్యాలి.
* కార్టూన్‌ల వెనక అడ్రసు తప్పనిసరిగా వుండాలి.
* పోటీలో ఎంపిక చేసిన (బహుమతిరాని) కార్టూన్‌లను మామూలుగా ప్రచురించే హక్కు మాకుంటుంది.
* పోటీ విషయంపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
* కార్టూన్‌లు— ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36 సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్ 3 కు పంపాలి.

కార్టూన్‌లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ డిసెంబరు 15.